Published from Eluru

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

అమ్మ వారికి సారె సమర్పించిన చంద్ర బాబు దంపతులు



ఏలూరు ELURU

సంపుటి:01 | సంచిక:138 | గురువారం | మే 22, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.138 | Thursday | 22 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

## నేటి నుంచి నెలరోజుల పాటు ఏపీలో యోగాంధ్ర 2025

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీదే**

**ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి**

**విశాఖ వేదికగా జూన్ 21న ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం**

**రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర -2025 నిర్వహణ**

**మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న సీఎం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుంద న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదేయోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచంమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతా నికో, ఒక మతానికో సంబంధించినది కాదు. ప్రపంచంలో అన్ని దేశాల్లో, మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుపుకునే కార్యక్రమం. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా.

మిగతా 2లో

## ఏపీకి కుంకీ ఏనుగులు





ఏపీకి కుంకీ ఏనుగులు రంజనీ, దేవా, కృష్ణా, అభిమన్యు, మహేంద్ర కుంకీ ఏనుగులను ఏపీకి కర్ణాటక అందజేసింది.

# బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా



**వెన్నా బాలకోటి రెడ్డి బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్ కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా**

**కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా**

**వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు**

**ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం**

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లిః

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజ కవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దా లుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు.

మిగతా 2లో

# గుంటూరు కారమా మజాకనా...?



పూర్తి వివరాలు మీ ప్రజాభూమి లో రేపటి సంచికలో...

బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ గాడి ఆటలకు అంతం లేదా...

అవినీతి తిమింగలం గంధం ప్రసాద్ ఆనవాళ్లు ఇంకా ఉన్నాయా. . నేతి మాటలు ..నీతి లేని చేష్టలా...

ఈ బ్రోకర్ గాడితో కారం కు ఉన్న లింకేంటీ...

వట్టూరి వారి వీధి లో అక్రమ నిర్మాణాలకు నియమాలు లేవా...

మార్వాడి గుడి ప్రక్కన ఉన్న మాయాజాలమేమిటీ...

గుంటూరు కారం కు బ్రోకర్ బేరాలు బాగా కుదిరాయా...

ప్లానింగ్ సెక్రెటరి పక్కాగా ప్లాన్ అమలు చేసారా... ప్లాన్ వేశాడ...

బ్రోకర్ తో బాయి భాయి అనుకున్నారా...

అసలీ బ్రోకర్ గాళ్ల కు బిల్డింగ్ తో సంబంధం మేమిటీ...

మున్సిపల్ అధికారుల కళ్లకు మబ్బులు కమ్మాయా...

ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేదేవరు..

గుంటూరు కారం.. బ్రోకర్ చేసిన పనేంటీ...



# ఎవడీ బ్రోకర్ భార్గవ్...?

బిల్డింగ్ ప్లాన్ కావాలంటే బ్రోకర్లు ఉండాలా..

బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ,ప్లానింగ్ సెక్రటరీ లు ఉండేదెందుకు...

ప్రభుత్వ కార్యకలాపాల్లో బ్రోకర్ల పాత్రమేటీ...

కోట్లు దోచుకున్న నాటి అవినీతి ప్రసాద్ లదే హవ్వా కొనసాగుతుందా..

ఆదివారం వస్తే చేపలు పీతలు అందుకునే అమ్మగారు ఎవరూ..?

మాంసం మోసం ముష్టి గాళ్లను ప్రోత్సహించే ఆ ఉన్నాతాధికారి ఎవరూ...

ఊడిగం చేసినందుకు ఊరంతా దోచిపెడతారా...

విజిలెన్స్ నివేదికలున్నా విశేష అధికారు లిచ్చింది అందుకేనా...

ఈ మోసగాళ్ల అవినీతి లో ఆమె వాటా ఎంత...?

అత్యున్నత స్థాయి లో ఉన్నా ఇంత అన్యాయం వేస్తారా..

బెజవాడ పశ్చిమ లో ఆ కిల్లి గాడికి ఈ లొల్లి గాడి ఉంటే చాలా...

ఆవినీతి ఉందంటే ఆ వాయిస్ తో అసత్య ప్రచారం చేయిస్తారా..

ఈ బ్రోకర్ ఆ బ్రోకర్లు భవనాలకు అనుమతులు ఇస్తారా...

జగనన్న జమానాలో జరిగింది ఇప్పుడు కూడా జరుగుతుంటే...

ఈ బ్రోకర్లంతా జగన్మోహనుడి పేరు తోనే జేబులు నింపుకున్నారు గా...

43 డివిజన్ ఐరన్ యార్డ్ షెడ్ కు బ్రోకర్ బేరాలు చేశాడా...లేదా...

చర్చి సెంటర్ టీ స్టాల్ వద్ద వీడి ఆటలు సాగక పోతే...

సిగ్గులేని రాతలు నిస్సిగ్గుగా రాయిస్తారా...

వాడి కింద నలిపే తెలిసి అందరి మీద అసత్య ప్రచారాలు చేస్తారా...

ఈ బ్రోకర్ గాళ్ల పై నిఘా పెడితే పట్టణ ప్రణాళిక విభాగం ప్రక్షాళన అవుతుందేమో...

బాసటగా నిలుస్తున్న బాపతి కి తెలియదా...తెలిసి కూడా..

సైకిల్ జమానాలో ఫ్యాన్ జోరు తగ్గక పోయేనే...

ముఖ్యమంత్రి గారు ఈ మున్సిపాలిటీ మురికి ని కడిగెయ్యలేరా...

ఏమిటా మురికి...ఎవరా బ్రోకర్లు...

ఏమిటా దోపిడీ...

పూర్తి వివరాలు త్వరలో మీ ప్రజాభూమి లో..

ప్రజాభూమి

## భయపెట్టి పాలించాలనుకుంటున్నారు... మద్యం కుంభకోణం జరగలేదు: మిథున్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, ప్రజల ను భయభ్రాంతులకు గురిచేసి పరిపాలించాలనుకోవడం అవివేకమని ఆయన మండి పడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ తీరును తప్పుబడుతూ మిథున్ రెడ్డి పలు కీలక ఆరోపణలు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజల దృష్టిని మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే వాహనాలను రద్దు చేయడం సరైన చర్య కాదని హితవు పలికారు.

# సంపాదకీయం

## టీపై క్లారిటీ..!





టీ డే శుభాకాంక్ష
లతో
ఓ హాయ్..దాంతో
పాటు ఓ
చాయ్..జనాన్ని
నడిపించే
ఇంధనంమన
సంస్కృతికి
మూలధనం!అన్నిటా
వెరై..టీ..ఉన్నత
చదువులకు
యూనివర్సి..టీ..దయ
చూపాలంటే
పి..టీ..చిన్న ఊరు
అభివృద్ధి సాధిస్తే
సి..టీ..సాంకేతిక ప్రగతి
ఐ..టీ.._పేమెంట్లకు
పే..టీ..ఎం..సొమ్ము
తీసేందుకు
ఎ..టీ..ఎం..వయసు
మళ్ళినాకవచ్చే గౌరవం
ఆం..టీ...ఇవన్నీ పక్కన
పెడితే అస్సలైన
క్వాలి..టీ..అస్సాం
టీ..మురిపించే ఇరానీ
టీ..!పెద్దోళ్ల పార్టీలైతే హై
టీ..పేదోళ్ళకు బడ్డీ
టీ..ఇప్పుడు కొత్తగాటీ
టైం..టీ ట్రీ..టీ
హౌస్..టీ గార్డెన్..పేరే
దైనా దొరికేది అవే టీ
నీళ్ళుచిన్నోడి దగ్గర
కొంటే అతగాడికి ఆ
రోజు
గంజినీళ్లు..మామూలు
వ్యాపారికి నాలుగు
రాళ్లు..!!నలుగురు ఓ
చోట చేరితే..కాలక్షేపా
నికి..స్నేహ
బంధానికి..అతిథి
మర్యాదకి..అలసట
నుంచి విముక్తికి..టీఒక్కో
సారి అన్నం మానేసి
టీ..మొత్తానికి ఈ టీతో
మానవజీవితానికి విడదీ
యలేని
బంధం.."గాఢ"మైన
అనుబంధం..ఇంటింటా
అది వెదజల్లే
సుగంధం..అసలు టీ కి
లేనే లేదు పోటీ!
కొసమెరుపు..దంపతుల
అనుబంధం..వన్ బై టూ
చాయ్.. స్నేహబంధానికి
టూ బై త్రీ..ఎంజాయ్
మెంట్ ఫ్రీ..!



## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

మొదటిపేజీ తరువాయి

నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం. ప్రధాని మోదీ దీక్షతో, పట్టుదలతో ఈ కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి మనవంతుగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో , ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాంజూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వా ములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అంద జేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మన రాష్ట్రంలో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాలు 21 ఉన్నాయి. అమరావతి బుద్ద స్థూపం, లేపాక్షి శిల్పారామం, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ , అఖండ గోదావరి ఇలా 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించే ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారు చేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. పాఠశాలలో రెండు వేల మందిని తయారుచేస్తాం.యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం. స్కూళ్లు మొదలవగానే గంట సేపు విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పిస్తాం. యోగా గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వాలంటీర్లకు జూన్ 21న ప్రధాని సభలో పాల్గొనే అవకాశం కల్పిస్తాం.

ఆరోగ్యమే మహాభాగ్యంఅందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు.

అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు. హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలిదివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటి రెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసాఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖ సాగర తీరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితర ఉన్నతాధికారులతో కలిసి హోంమంత్రి అనిత బీచ్ రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లను ఆమె కూలంకషంగా పరిశీలించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.

## అమ్మవారికి సారె సమర్పించిన చంద్రబాబు దంపతులు

కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబు ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్న బాబు, భువనేశ్వరి



ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:-

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్నారు. తన భార్య నారా భువనేశ్వరితో కలిసి ఆయన ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనం తరం వీరు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు.

అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యే క పూజలు నిర్వహించారు. మరోవైపు అమ్మవారి విశ్వరూప దర్శనం ఏడాదికి ఒకసారి మా త్ర మే ఉంటుంది. దీంతో, అమ్మవారి విశ్వరూప దర్శనం కోసం భక్తులు భారీగా తరలి వచ్చారు.

## ఏపీకి కుంకీ ఏనుగులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఆంధ్రప్రదేశ్‌లో అడవి ఏనుగుల దాడులతో అల్లాడుతున్న రైతులకు ఊరట లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలించి, కర్ణాటక నుంచి ఐదు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు ఏపీకి రానున్నాయి. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో ఈ ఏనుగులను ఏపీకి అప్పగించే కార్యక్రమం జరిగింది. బెంగళూరులోని విధానసౌధలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అప్పగింతకు ముందే, ఏపీకి రానున్న ఐదు ఏనుగుల పేర్లను కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసింది. వాటి పేర్లు రంజని, దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అని వెల్లడించింది.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను" అని హామీ ఇచ్చారు.

గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం" అని ఆయన తెలిపారు.

అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. "రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు" అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-




విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే "కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి" అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. "ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు

ప్రజా భూమి విశాఖపట్నం




భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు 2025 జూన్ 21వ తేదీన విశాఖ నగరం వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు యోగాంధ్ర 2025 పేరున మే 21 నుండి 2025 జూన్ 21వ తేదీ వరకు విశాఖ నగరంలో యోగా కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో .. 2025 మే 21వ తేదీ బుధవారం ఆర్కే బీచ్ సమీపంలో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల బహిరంగ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని ప్రభుత్వ విప్ ,విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పీజీవిఆర్ నాయుడు, మండలి శాసనసభ్యులు వేపాడ చిరంజీవిరావు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, చైర్మన్ యోగాంధ్ర 20 25 ఎమ్ ఎన్ . హరేంధిర ప్రసాద్,విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి, ఇతర జిల్లా అధికారులతో కలిసి మేయర్ యోగా క్రియలను చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు.

## వర్షం పడితే చెరువు గా మారుతున్న రోడ్ వాహానాల రాక పోకలకు అంతరాయం

ప్రజాభూమి అమలాపురం





అంబెద్కర్ కోనసీమజిల్లా కిత్తనచెరువు పంచాయితీ గ్రామం మీదుగా రెండు ప్రధాన రోడ్ మార్గాలకు అనుసందానం గా ఉన్న బి టి రోడ్ పూర్తిగా పాడై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం వస్తే రోడ్ చెరువును తలపించే విధంగా మారుతుంది. ఈ రోడ్ మార్గం గుండా నిత్యం ప్రయాణీకుల రద్దీ బారీగా వుంటుంది. జిల్లాలో అన్నిగ్రామాలకు అందుబాటుగా ఈరోడ్ మార్గం ఉన్నందున పరిసర ప్రాంతా లకు చేందిన ప్రజలు ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తారు. స్వర్గీయ వై యస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్య రావు ఈ రోడ్ నిర్మాణానికి అంకురార్పణ చేసారు. అప్పటి నుండి ఈ రోడ్ ను పట్టించుకున్న నాధుడే లేకపోవడంతో రోడ్ మద్యలో దిగబడి పోవడం తో కొద్ది పాటి వర్షం పడినా చెరువుగా మారిపోతుంది . ఇటివల కురిసిన వర్షాలు కారణంగా నీటితో నిండి పోవడంతో ఆగ్రామ సర్పంచ్ భర్త రోడ్ పై నీరు కాలువలోకి పోయేందుకు తవ్వి ప్రయాణీకులు నడిచి వెళ్లేందుకు పనులు ప్రారంభించాడు. రోడ్ దుస్థితి ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినట్టు సర్పంచ్ కుంచే దుర్గ తెలిపింది. బి టి రోడ్ కావున అధికారులు స్పందించి ఈరోడ్ నిర్మాణం చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకేస్తున్న నాయకుడు!

ప్రజా భూమి విశాఖపట్నం



విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్పొరేటర్, KNR చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీ కందుల నాగరాజు నిత్యం ప్రజల్లో మమేకమై, వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజల అవసరాల పట్ల స్పందనగా ఈరోజు 32వ వార్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన స్వయంగా సందర్శించి, పనుల పురోగతిని పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడుతూ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.వార్డులోని ప్రతి కుటుంబం సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని నిరంతరం పనిచేస్తున్న ఆయన సేవలు ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. జనానికి దగ్గరగా ఉండే ఈ నాయకత్వమే ప్రజాస్వామ్య బలానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## ఎన్టీఆర్ వైద్య సేవలపై సూపర్డెంట్ సమీక్ష

ప్రజాభూమి,రామచంద్రాపురం.

రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి నందు ఏరియా ఆసుపత్రి సూపరిండెట్ ప్రవీణా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్య సేవలు ,వైద్య సేవలు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్షలో వైఖ్యులు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్యశ్రీలో కేటా ఎంట్రీ ఆపరేటర్లు, వైద్యమిత్రలు ,ఓపి, ఐపి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పేషంట్ల ఏరియ ఆసుపత్రి కి వచ్చేటప్పుడు ఆధార్కార్డు, సెల్ ఫోన్ నెంబరు, ఆరోగ్యశ్రీ కార్డు విధిగా తెచ్చుకొని నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు .

## కళా జాతాలతో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి పై అవగాహన

ప్రజాభూమి,రామచంద్రాపురం.



విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంసథ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా లెప్రసీ మరియు ఎయిడ్స్ టిబి ఆఫీసర్ డాక్టర్ భరత్ లక్ష్మి సంయుక్తంగా నిర్వహిస్తున్న కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్ ఐ వి,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం డా: బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రాజీవ్ గృహకల్ప నందు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. పట్టణ,గ్రామలలో వీధి నాటకం ద్వారా హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు ? రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి , సుఖ వ్యాధులు సిఫిలిస్,గనేరియా మొదలైన వ్యాధుల కు చికిత్స విధానం గురించి, కండోమ్ యొక్క ఉపయోగాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రామచంద్రాపురం ఐ.సి.టి.సి కౌన్సిలర్ బేబి శిరీష మాట్లాడుతూ హెచ్ ఐ వి,ఎయిడ్స్ గురించి, ఎ ఆర్ టి మందులు సిడి4 టెస్టింగ్, వైరల్ లోడ్ టెస్టులు తదితర వాటి గురించి తెలిపారు.మరింత సమాచారం కొరకు దగ్గర లో ఉన్న రామచంద్రాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్.ఆర్.సి. కౌన్సిలర్ నాగన్న, జన కళ్యాణ్ వెల్ఫేర్ స్వచ్ఛంద సేవా సంస్థ దొరబాబు,లక్ష్మి,ఆపార్టమెంట్ ప్రజలు మరియు ఎమ్మెల్యే హెచ్ పి సింధు ,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలవలు, రోడ్లు కలిసిపోయాయి - ఈ తప్పు ఎవరిది..?

ప్రజాభూమి విశాఖపట్నం



బాజీ జంక్షన్ 90 వార్డ్ గోపాలపట్నం స్మశానం జంక్షన్ నుండి ఎన్ఏడి వరకు రోడ్లు కాలువలు కలిసిపోయాయి, దీనికి కారణం మున్సిపాలిటీ శానిటేషన్ విభాగం నిద్ర మత్తుకు కారణం అని ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నారు, ఈ ప్రాంతాన్ని చూసినవారు చెప్పేది ఒకటే శానిటేషన్ విభాగం ముందు చూపు లేకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం, ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం కట్టిన కాలువలు చిన్నవి కావడం, కార్పొరేటర్లు వస్తారు, వారి సమయం పూర్తయిపోయి వెళ్ళిపోతారు, కానీ జీవీఎంసీ అధికారులు ఉంటారు కానీ నెల నెల జీతం కోసమే వస్తున్నారు, అని ఆరోపణలు, జీవీఎంసీ శానిటేషన్ విభాగం కళ్ళు తెరిచి ఇలాంటి సమస్య ముందు ముందు తలెత్తకుండా కాలువలు శుభ్రం చేయడంలో మీ సేవలు అందించాలని, సిబ్బంది ఎక్కువ- పని తక్కువ అనే సాంప్రదాయాన్ని దగ్గరికి చేరనవ్వకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరులో మార్పు రావాలి

- టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలి
- రోగులకు సేవలందించి మన్ననలు పొందడంలో అగ్రస్థానంలో నిలవాలి
- సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అనారోగ్యానికి గురై చేతిలో చిల్లిగవ్వలేని పరిస్థితిలో నిరుపేదలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రులకు వస్తారని.. అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం దైవసేవతో సమానమని, రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంలో ప్రభుత్వాసుపత్రిని అగ్రస్థానంలో నిలపాలని, టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశం బుధవారం సొసైటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వాసుపత్రిలో చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించి, పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల పనితీరుపై సేకరించిన ప్రజాభిప్రాయ నివేదిక ప్రకారం విజయవాడ సర్వజనాసుపత్రికి ఇచ్చిన నివేదికలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మందుల సరఫరా, పారిశుద్ధ్యం, అవినీతి రహిత సేవలు ఆశించిన స్థాయిలో లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ఈ విషయంపై వైద్యాధికారులు పునరాలోచన చేయాల్సిన అవసరముందన్నారు. సమావేశాలు మౌలిక వసతుల అభివృద్ధి పనులకే పరిమితం కాకూడదని.. అభివృద్ధితో పాటు వైద్యులు, సిబ్బంది అందించే సేవలు పేద రోగులకు సంతృప్తికరంగా ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధించి ప్రజాభిప్రాయంలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశముంటుందన్నారు.

ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదని.. అన్ని విభాగాధిపతులు, సిబ్బంది సమష్టి కృషిగా టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అనారోగ్యం బారినపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోలేక ఎంతోనమ్మకంతో ప్రభుత్వాసుపత్రులకు వైద్యం కోసం వచ్చేవారిని ముందు ఆప్యాయతతో పలకరించి, వారికి మనోధైర్యం కలిగించినప్పుడు సగం రోగం నయం చేసినట్లవుతుందన్నారు. పేదలకు అందించే వైద్యసేవలు దేవుని సేవతో సమానమనే భావన వైద్యులు, సిబ్బందికి కలగాలన్నారు. ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు, మందులను సరఫరా చేసేందుకు నిధులు కేటాయించేందుకు వెనుకాడటం లేదని.. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి కోరిన వెంటనే సహకారమం దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై నమ్మకాన్ని కలిగించినట్లయితే ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**మరింత నాణ్యమైన సేవలందించాలి: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన విజయవాడ సర్వజనాసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు రోగులకు మరింత నాణ్యమైన సేవలందించడంలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఆదర్శవంతమైన ఆసుపత్రిగా జీజీహెచ్‌ను తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషిచేయాలని సూచించారు.

**పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రభుత్వం దృష్టి: ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**

శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 దార్శనికత లక్ష్యాలను చేరుకునేందుకు పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందని.. దీనికి అనుగుణంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. అనారోగ్యంతో జీజీహెచ్‌కు వెళితే నాణ్యమైన వైద్య సేవలు పొంది, ఆరోగ్యవంతంగా ఇంటికి తిరిగివెళ్లొచ్చనే భరోసా కల్పించేలా సేవలందించాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీఎంఈ డా. వెంకటేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. పి.అశోక్ కుమార్, ఆర్ఎంవోలు డా. పద్మావతి, డా. మంగాదేవి, డా. శ్రీనివాస్, డా. నాగార్జున, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## 25న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 25 కేంద్రాల్లో ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈ నెల 25న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. జిల్లాలో 25 కేంద్రాల్లో 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ నెల 25న ఆదివారం ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు రెండు సెషన్లలో పరీక్ష జరగనుందన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్‌స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపరింటెండెంట్ సలీమ్, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, లైజనింగ్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులు, వెన్యూ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్ ను కిడ్నాప్ చేసి చిత్రం పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి....

### విద్యార్థి నోట్లో మూత్రం పోసి హత్యాయత్నం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి....

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్..

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు.



తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్ ను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టి బీటెక్ చదువుతున్న విద్యార్థి నోట్లో మూత్రం పోసి హత్యాయత్నం చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేకపోరాట సంఘం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ అమానవీయదారుణఘటన పై కె.వి.పీ.ఎస్ నిరసన వ్యక్తం చేసింది ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దళిత విద్యార్థిని ఒరేయ్ అంబేద్కర్ జాతి నా కొడకా అంటూ ప్రతీ రోజూ అవమానించడం దుర్మార్గ కుల దురహంకార చర్య అని ఈ చర్యలు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాస రావు ప్రసాద్ సుబ్బారావు మంగ రాజు పోసి తదితరులు పాల్గొన్నారు.

## 50,51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

ప్రజా భూమి విశాఖపట్నం



విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాదు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వహక ఇంజనీరు భరణి, సహాయక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ లో అయోధ్య రామ మందిరం నమూనాపర్పాటు

ప్రజా భూమి విశాఖపట్నం






విశాఖ గరుడ అయోధ్య రామ మందిరం.నమూనా ప్రదర్శనను ఏర్పాటు చేశారు.విశాఖ బీచ్ ప్రాంతంలో అనుమోల్ విల్లా ఈ అద్భుత దృశ్య నమూనా సిద్ధం చేశారు.300 మంది కళాకారులు , 90 మీటర్లు ఎత్తు తో ఈ అయోధ్య రామ మందిరాన్ని నిర్మించారు.ఎక్కడ ఇనుము సిమెంట్ వాడకుండా ..ఈ నిర్మాణం చేసినట్టు నిర్వహణ సారధి దుర్గా ప్రసాద్ చెప్తునారు. అయోధ్య లో ఆలయం ఏ రకంగా ఉంటుందో.అదేరీతిలో ..ద్వారాలు, గోపురాలతో నిర్మించారు. చక్కటి విద్యుత్ దీపాలు వెలుగులో మరింత శోభమయంగా అయోధ్య మందిరం అలరిస్తోంది. ఈ నెల 22 ఉదయం 8:30 నిముషాలకు లాంఛనంగా ఈ అయోధ్య ఆలయ నమూనా ప్రారంభిస్తునట్టు నిర్వాహకులు దుర్గా ప్రసాద్ ప్రకటించారు. మహా కుంభ మేళా లో మొదలు పెట్టిన ఈ ప్రదర్శన విశాఖ లో రెండో ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు..

ప్రజాభూమి


## అంగరంగ వైభవంగా గంగమ్మ ముత్యాలమ్మ జాతర ప్రారంభం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



అంగరంగ వైభవంగా గంగానమ్మ ముత్యాలమ్మ జాతర్లు ప్రారంభమయ్యాయి. జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో మొదలైన గంగాణమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల జాతర (కొలుపుల) మహోత్సవ కార్యక్రమం. నేటి నుండి మొదలుకొని 10రోజులు జరగనున్న అమ్మవారి ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. జూన్ 1వ తేదీన కనులవిందుగా జరగనున్న బలిచేట కార్యక్రమం ఉంటుందని చెప్పారు.సుమారు 50వేల మంది వరకు పాల్గొంటారనే అంచనా తో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పాల్గొననున్న పలువురు ప్రముఖులు, రాజకీయ వేత్తలు, ఇంటి ఆడపడుచులు, పెద్ద ఎత్తున పాల్గొని ఉన్నట్లు చెప్పారు.

## కొండ రెడ్డి గ్రామాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఐటిడిఎ పీవో రాములు నాయక్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని కొండరెడ్డి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాజెక్ట్ అధికారి కె. రాములు నాయక్ పరిశీలించారు. మారుమూల గ్రామాలైన రెడ్డి బొడ్డేరు, గొట్టాలరేవు, రేపల్లె రేగులపాడు గ్రామాలను పిఓ రాములు నాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పలు అభివృద్ధి పనులు తీరును అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రధానమంత్రి– జన్మన్ కార్యక్రమంలో మంజూరైన (ఒక్కో గ్రామానికి రూ 60 లక్షల వ్యయంతో ) బహుళ ప్రయోజనాల కేంద్రాల (మల్టీపర్పస్ సెంటర్) భవన నిర్మాణాలను పరిశీలించారు. అదే క్రమంలో ప్రధానమంత్రి– జన్మన్ నందు మంజూరై, నిర్మాణం జరుగుతున్న గురుగుమిల్లి – పూచిక గొంది రహదారి పనుల నాణ్యతను పరిశీలించారు. భవన నిర్మాణాలు, రహదారి పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పి వో రాములు నాయక్ వెంట గిరిజన సంక్షేమ శాఖ,డి. ఇ, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## కె.ఆర్.పురం కేంద్రంగా పోలవరం ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలి

### టి.సుధాకర్. జిల్లా కార్యదర్శి,సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం ( కె. ఆర్.పురం) కేంద్రంగా పోలవరం ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ, జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ కోరారు. స్థానిక పత్రికలకు బుధవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో కూటమి పార్టీల ఎన్నికల వాగ్దానాల హామీలలో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాలను కలుపుకొని పోలవరం, రంపచోడవరం, చింతూరు, కుక్కునూరు, డివిజన్లు, కోట రామచంద్రపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయాలని సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన ప్రజలు జీవిస్తున్న ప్రాంతంలో ఆదివాసి చట్టాలు, గిరిజన హక్కులు పరిరక్షణ కోసం, గిరిజన ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతం అంతా ప్రత్యేక పరిపాలన విభాగంలోకి రావాలని అన్నారు. ఆదివాసీల వెనుకబాటుతనం నుండి ఆర్థిక అభివృద్ధి వైపు పురోగమించాలంటే ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి, అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే తరుణంలో ప్రత్యేకమైన జిల్లా ఏర్పాటు చెయ్యడం వల్ల ప్రతి గ్రామానికి మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడానికి అనువుగా ఉంటుందని అన్నారు. గత వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాలను కలుపుకొని ప్రత్యేక జిల్లా ఏర్పాటు ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. కూటమి ప్రభుత్వమైనా జిల్లా ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ముత్యాలమ్మ తల్లి పోతురాజు :ఆంజనేయ స్వామి విగ్రహాలు ప్రతిష్ట



ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం త బ్బి వారి గూడెం లో గిరిజనులచే "ముత్యాలమ్మ తల్లి, పోతురాజు మరియు అంజనేయ స్వామి విగ్రహల ప్రతిష్ట మహోత్సవం సం ధర్భముగా మూడు రోజులుగా యజ్ఞ హెూమాలు వేదులు జనార్దన్ చెప్పారు. పాతపందు వారి గూడెం, పాత చీమల వారి గూడెం & తబ్బిసి వారి గూడెం లలో విగ్రహాల యొక్క ఊరేగింపు జరిగింది. గిరిజన ఋ త్వికులు పాల్గొంటున్నారు. నేడు జరిగిన ఈ హెూమం లో కొమరం పోతురాజు దంపతులు,మొడియం చల్లా రావు దంపతులు , పరమేశ్వర రావు, పోల రావు, ఉక చందరావు తదితరులు పాల్గొన్నారు గిరిజన గురువు కుర్సం శివ కృష్ణ ఆధ్వర్యంలో... తెల్లవారుతే గురువారం నాడు 6.00 లకు విగ్రహాలు ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రతిష్ట ప్రతి ఒక్కరూ పాల్గొని.. ముత్యాలమ్మ తల్లి, పోతురాజు & ఆంజనేయ స్వామి యొక్క ఆశీస్సులు పొంద వలసిందిగా భక్తులను కోరారు.

## అన్నందేవుల చంటికి జీవవైవిధ్య పురస్కారం -2025

ప్రజాభూమి, కడియం :



అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే జీవవైవిధ్య సంరక్షణ పురస్కారానికి కడియం మండలం మాధవ రాయుడుపాలెం గ్రామ సర్పంచ్ అన్నందేవుల వీర వెంకట సత్యనారాయణ (చంటి) ఎంపికయ్యారు. ఈ నెల 22న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా చంటి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు . చెట్లు సంరక్షణ, మూగజీవుల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం, సంస్కృతులు, సంప్రదాయాలు, పర్యావరణ సంరక్షణ, తదితర అంశాలలో గత పాతికేళ్లుగా అన్నందేవుల చంటి చేస్తున్న కృషికి గాను ఆంధ్ర ప్రదేశ్ జీవవైవిధ్య మండలి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి మెంబర్ సెక్రటరీ పి.రామకృష్ణ ఈ మేరకు చంటికి ఎంపిక పత్రాన్ని పంపించారు. గత 20 ఏళ్ల క్రిందటే రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించటం, గోవులు, ఇతర పాడిని చక్కగా పెంచడం, పురాతన మండువాలోగిలిని పునః ప్రతిష్టపించటం, గ్రామీణ జానపద కళలు గరగలు, గారడీలు వంటి వాటిని ప్రోత్సహించి సంరక్షించడం, వరి కుచ్చులు కట్టించి పక్షి జాతులను కాపాడటం, ఇంకుడు గుంటలు త్రవ్వించి భూగర్భ జలాలను సంరక్షించటం, సోలార్ యూనిట్ల ద్వారా విద్యుత్ ఉపయోగించుకుంటూ ప్రకృతి వనరులను సద్వినియోగం చేసుకోవటం, ఔషధ మొక్కల పెంచడం వంటి జీవ వైవిధ్య కార్యకలాపాలకు ఏళ్ల తరబడి విశిష్ట కృషి చేస్తున్నందుకు గాను సర్పంచ్ అన్నందేవుల చంటి ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

## ఏలూరు పట్టణానికి డా.బి, ఆర్, అంబెడ్కర్ యూనివర్సిటీ

**ఏలూరు సమీపంలో త్వరలో డా??బి, ఆర్, అంబెడ్కర్ యూనివర్సిటీ నిర్మించడం శుభపరిణామము రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారది**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు పట్టణ సమీపంలో డా??బి, ఆర్, అంబెడ్కర్ యూనివర్సిటీ త్వరలో కూటమి ప్రభుత్వం నిర్మించడం గొప్ప శుభపరిణామం అని మంత్రి అన్నారు.కొంత మంది విద్యార్థులు కొన్ని కొన్ని కారణాల వలన విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు ఈ యూనివర్సిటీ ద్వారా దూర విద్యను అభ్యసించ వచ్చన్నారు.చదువు, వయసుతో సంబంధం లేకుండా అంబెడ్కర్ యూనివర్శిటీ ద్వారా దూర విద్యను అభ్యసించి డిగ్రీలు పొంద వచ్చన్నారు, తద్వారా రాష్ట్రంలో అక్షర శాతం పెరుగుతుందన్నారు ,రాష్ట్రంలో విద్యా శాతం పెరగడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి తద్వారా అర్థ కా బి, వృ ద్ది సాదించవచ్చన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యకు వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ముఖ్యంగా యువత, మహిళలు ఈ దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని అనేక సంస్కరణలు తెచ్చిందని పేర్కొన్నారు, విద్యార్థులకు తల్లి దీవెన, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యా ప్రమాణాలు పెంచిందని ప్రతీ ఒక్కరూ చదువుకొని రాష్ట్రంలో అక్షర శాతం నూటికి నూరు శాతం పెంచాలని అన్నారు, డాబి, ఆర్, అంబెడ్కర్ యూనివర్సిటీ ఏలూరు సమీపంలో నిర్మించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు, యూనివర్సిటీ ఏర్పాటు ను కేబినెట్ ఆమోదించడం తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పెనుకొండ లో అంబరాన్ని అంటిన మినీ మహానాడు మహోత్సవం.

**పండుగ వాతావరణంలో పెనుకొండ టీడీపీ 2025 మినీ మహానాడు.**

**మినీ మహనాడులో పలు కీలక అంశాలపై తీర్మానాలు**

**అభివృద్ధికి మారు పేరు తేదెపా**

**స్కాంరెడ్డి పని ఐపోయింది**

**ఐదేళ్ళలో వైసిపి చేయని అభివృద్ధి పది నెలల్లో చేసి చూపాం**

**అమృత్ పథకం ద్వారా పెనుకోండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికి తాగునీరు మంత్రి సవితమ్మ**




ప్రజాభుమి ప్రతినిధి,

పెనుకొండ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మినీ మహనాడు లో భాగంగా బుధవారం పెనుకోండలో మిని మహనాడు రాష్ట్ర బిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ గారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ,హిందుపురం ఎంపి బికే పార్థసారథి,పెనుకోండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రావు జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.,స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగ తెదేపా శ్రేణులను అత్సాహ పరుస్తు తేదేపా కార్యాలయంకు వెళ్ళారు,అక్కడ ఎన్టీఆర్ విగ్రహనికి నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు వీర జవాన్ మురళినాయక్ కు నివాళి అర్పించారు,అనంతరం మంత్రి సవిత మాట్లాడూతు వైసిపి హయంలోదోచుకో,దాచుకో,పంచుకో అనే సంస్కృతికి తెర లేపారని,ప్రజలు ఎమైపోతె ఎంటి మనం బాగుండాలనే ధోరణి అవలంభించారన్నారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసిపి ఐదేళ్ళలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల్లో పూర్తి చేసిందన్నారు,గత పాలకుల నిర్లక్ష్యం వలన పెనుకొండ అస్తవ్యస్థం అయ్యిందని ,ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేసారు,గతంలో వలస పక్షులు ఇక్కడకు రావడం,దొరికింది దోచుకోవడం తరువాత పారిపోవడం జరిగేదని,వైసిపి మంత్రిగా ఉన్న కూడా పెనుకోండలో అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు,తాను మంత్రిగ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి పెనుకోండ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన రోడ్లు,డ్రయినేజీలు,సిసి రోడ్లు,బోర్లు వేయించామని,అమృత్ పథకం ద్వారా పెనుకోండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు.

అభివృద్ధితో పాటు పిల్లల చదువులు ముఖ్యమని బిసి హస్టల్స్ ను పునః ప్రారంభించామని,మోన్న వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో ఎంజేపి పాఠశాలలు మొదటి స్థానంలో నిలిచాయంటే అది అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అన్నారు,మాజి సియం పరదాలకే పరిమితమయ్యాడని,పచ్చని చెట్లు నరికేయించాడని,నిరుద్యోగ యువతకు భవిత లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేసారు,కూటమి ప్రభుత్వం రాగానే మెగా డియస్సి ఫైల్ మీద సంతకం చేసిన ఘనత చంద్రబాబుది అన్నారు,తనకి పెనుకోండ ఓ కన్ను,రాష్ట్రం ఓ కన్ను అని,తేదేపా కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని,అందులో భాగంగానె సోమందేపల్లీ కి చెందిన నిమ్మకాయల రామాంజి అనారోగ్యంతో మరణించాడని,అతను గతంలో తెదెపా హయంలో చేసిన పనుల బిల్లులను వైసిపి ప్రభుత్వం నిలిపివేసిందని,ఆ బిల్లును కూటమి ప్రభుత్వం ఇచ్చిందని,నిమ్మకాయల రామాంజి కుటుంబానికి 5 లక్షల 50 వేలు నగదు అందించామన్నారు.తెదేపా కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి తను అండగా ఉంటానని,వైసిపి ప్రభుత్వంలో తన మీద తో పాటు ఎంతో మంది తేదేపా నాయకులూ,కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టారని,విటికి భయపడకుండా నా వెంట నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు తల వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు,అనంతరం మిని మహనాడుకు వచ్చిన తేదేపా శ్రేణులకు మంత్రి సవిత గిఫ్టు బాక్సులు అందించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుండి సీనియర్ నాయకులు వేలాదిమంది కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుసంపన్న ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా యోగాంధ్ర

- ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ఊరూవాడా యోగాంధ్ర మాసోత్సవాలు
- ఆనందమయ జీవితానికి ప్రతిఒక్కరూ యోగాకు చేరువకావాలి
- కనీసం రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలు ప్రోత్సాహం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు
- మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాభుమి ప్రతినిధి, విజయవాడ:

సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 సాకారం దిశగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు.

బుధవారం కృష్ణానదీ తీరాన హరిత బెరం పార్కు–పున్నమిఘాట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యసనాలు చేయించారు. అనంతరం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ భారతీయ వారసత్వ, ప్రాచీన సంపదను అందరికీ అందించాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధానమంత్రి చొరవ కారణంగా ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని రానున్నట్లు తెలిపారు. యోగా ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో నెలరోజుల పాటు ఊరూవాడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు రెండు కోట్ల మంది ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.

45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్:నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వనున్నామని.. వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నామని కృష్ణబాబు తెలిపారు. శిక్షణ పొందిన వారిద్వారా ప్రతి గ్రామంలో, వార్డులో ప్రజలకు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్‌కు వీలుగా ప్రత్యేక



యాప్‌ను రూపొందించడం జరిగిందని, పోర్టల్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో కనీసం నాలుగు పర్యాటక ప్రాంతాల్లో రాష్ట్రం మొత్తంమీద దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. థీమ్ ఆధారిత కార్యక్రమాలతో ప్రతి వర్గానికి యోగాను చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని కృష్ణబాబు పిలుపునిచ్చారు.

**యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు: కలెక్టర్ లక్ష్మీశ**

స్వర్ణాంధ్ర సాకారం దిశగా యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యాచరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ప్రతిఒక్కరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని కలెక్టర్ వివరించారు.

**నలుమూలలా వ్యాపించేలా కార్యక్రమాలు: ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్:**

గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా యోగా విశిష్టతను రాష్ట్రం నలుమూలలా వ్యాప్తి చెందేలా యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే మనం చేసే ప్రతి పని ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. యోగాతో జీవనశైలిని మార్చుకొని ఒత్తిడిని దూరం చేసుకొని ఆనందమయ జీవితాన్ని పొందుదామని పేర్కొన్నారు.

**అరగంట యోగా, ధ్యానంతో జీవితానికి కొత్త వెలుగు: మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర**

నేటి ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడం సవాలుగా మారిందని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించి, రోజువారీ జీవితంలో వెలుగులు నింపుకునేందుకు ప్రతిఒక్కరూ రోజూ కనీసం అరగంట యోగాభ్యసనాలు, ధ్యానం చేయాలని విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం సూచించారు. యోగాంధ్రలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక అవగాహన, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 23 ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కోత

- ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతు నిమిత్తం ఈ చర్య
- వినియోగదారులు ప్రజలు సహకరించాలి: జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణ, మండల విద్యుత్ వినియోగదారులకుఈ నెల 23 తేది శుక్రవారం నాడు 33/11కే వి ఎస్ ఎస్ ఏలేశ్వరం సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ వర్క్ అనగా సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేయు నిమిత్తం ఆరోజు అనగా శుక్రవారం ఏలేశ్వరం మండలంలోని ఈ దిగువ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సప్లై నిలుపుదల చేయబడును కాబట్టి గ్రామస్తులు సహకరించగలరని జగ్గంపేట ఏపీ ఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బుధవారం ఒక ప్రకటన లో వెల్లడించారు. ఇదిగో తెలిపిన గ్రామాలలో తాము తెలిపిన విధంగా విద్యుత్తు కోతను విధించడమైనదని ఆయన వెల్లడించారు. లింగంపర్తి, భద్రవరం, కొండ తిమ్మాపురం, మొలగల మెట్ట, ఏలేశ్వరం, సి రాయవరం, రమణయ్యపేట, మార్కండేయపురం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, జీవి పాలెం, సారంపేటపాడు, మల్లయ్య పాకలు, పీజీ పాడు, అప్పన్నపాలెం. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించగలరని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## గోదావరి కళాక్షేత్రం లో జరుగు మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు పాల్గొనండి

### - ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



జిల్లా కేంద్రం కాకినాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి నియోజవర్గ నలుమూలల నుండి వేలాదిగా టిడిపి శ్రేణులు తరలి రాగలరు. గురువారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కాకినాడ లోని వివేకానంద పార్కు వద్ద గల గోదావరి కళాక్షేత్రం, (పాథిన్ కన్వెన్షన్ హాల్) లో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. రాష్ట్ర, జిల్లా తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా తెలిపారు . ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న శంఖవరం రౌతులపూడి ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాలు ఏలేశ్వరం నగర పంచాయతీ నుండి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలిరావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు .

## కొద్దిపాటి వర్షానికే అధ్వానంగా తయారవుతున్న రోడ్లు

### దిగబడిపోతున్న వాహనాలు

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లాలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి . గోతులపడిన రోడ్లకు కేవలం మరమ్మతులు చేపట్టి గోతులు మాత్రమే పూడ్చారు తప్ప ఎక్కడా పూర్తిగా రోడ్లు వేయక పోవడంతో ఈ ప్రాంతంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా రోడ్లన్ని గోతులు పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. రోడ్లు మార్జిన్లు కరిగి పోవడం మధ్యలో గోతులు పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. రాజోలు నుండి చింతపల్లి వెళ్లే రోడ్ పూర్తిగా పాడై పోవడంతో మంగళవారం ప్రయాణీకులతో వెళుతున్న ఆర్టీసీ బస్ దిగబడి పోయింది. ఎప్పటి నుంచో రోడ్ వేయాలని ప్రజలు కోరుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పాడై పోతున్న రోడ్లు కు నిధులు కేటాయించి రోడ్లు వేయవలసిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుయున్నారు.

## 14వ రోజుకు ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



ప్రజాభూమి పెద్దాపురం

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కార్మికులు నిరసన తెలు పుతూ నినాదాలు చేశారు. తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. మండల సిఐటియు, ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళ వారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మం డల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లా డుతూ తమ న్యాయబద్ధమైన కోర్కెలను తీర్చాలని ఇంజనీరింగ్ కార్మికులు గత 14 రోజులుగా సమ్మె చేస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమ న్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందిం చి ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లపై యూని యన్ నాయకులతో చర్చించి చట్ట ప్రకారం కార్మికులను న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.శ్రీనివాస్, డి.కృష్ణ, సిహెచ్. సత్యనారా యణ, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు చింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగ, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రజాభూమి, కాకినాడ




తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లకు రావాల్సిన బకాయి జీతాలను తక్షణమే చెల్లించాలని కలెక్టరేట్ వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తరువాత తల్లిని బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడంలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు కృషి చేస్తున్నారని అన్నారు. నిబద్ధతగా విధులు నిర్వహి స్తున్న డ్రైవర్లకు జీతాలు మాత్రం ప్రభుత్వం చిత్తశుద్ధితో చెల్లించడం లేదన్నారు. నెలకు రూ.7800 వేతనం ఇస్తున్నారని, ఆ వేతనాన్ని సైతం సక్రమంగా అందివ్వడం లేదన్నారు. గత మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నెలతో కాంట్రాక్ట్ గడువు ముగుస్తున్న తరుణంలో ఈ వ్యవస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహణ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించా లన్నారు. తొలుత డ్రైవర్లు జిజిహెచ్ వద్ద గల తల్లి బిడ్డ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్.సాయికుమార్, వి.మల్లికార్జునరావు, బి.చిన్న బాబు, వి.కుమార్, బి.సుభాష్, ఎం.రమణ, విజరు, శంకర, నరేష్, సతీష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్.ఐ నిర్లక్ష్యవైఖరే వైస్సార్ నాయకులు రామాలయం ధ్వంసం చేయడానికి మూల కారణం

### ప్రత్తిపాడు ఎస్.ఐ తీరు పై ఎమ్మెల్యే సత్యప్రభ వద్ద సాంభమూర్తి ఆవేదన

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



గత నలభై రోజుల క్రితమే రామాలయం ధ్వంసం చేయడానికి వైస్సార్ పార్టీ కి చెందిన కొందరు వ్యక్తులు కుట్ర పన్నుతున్నారని,తగిన నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానిక ప్రత్తిపాడు ఎస్.ఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే రామాలయం ధ్వంసం చేశారని బుధవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా వద్ద రామాలయం పెద్ద గొర్ల వీరసాంభమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.ఫిర్యాదు ఇచ్చిన అనంతరం చర్యలు చేపట్టాలని కోరుతూ ఎన్నిసార్లు తమ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ భేఖాతరు చేశారని పెదశంకర్లపూడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఇంత అన్యాయంగా,నీచంగా దిగజారిపోయి రాజకీయ లబ్ది కోసం రామాలయం ధ్వంసం చేసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షుడు కిల్లాడి బాబ్జి ,గొనగాని రామకృష్ణ, కోనేటి రాజబాబు ల పై కేసు నమోదు చేయకుండా ఉండడానికి ఏం లాలూచి పడ్డారో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా తాత్సారం చేయకుండా కేసు నమోదు చేయించి చేయాలని కోరగా ఎమ్మెల్యే సత్యప్రభ స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## తుని అన్నవరం రైల్వేస్టేషన్లో ఎల్టిటి న్యూఢిల్లీ గరీబ్ రథ్ రైళ్లు నిలుపుదల చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




విజయవాడలో డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మీటింగ్ బుధవారం ఉదయం డి ఆర్ ఎం మరియు డి ఆర్ యు సి సి చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలను డి ఆర్ యు సి సి కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజవర్గం కొంతంగి కొత్తూరు జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు ప్రస్తావించారు. కాకినాడ పార్లమెంటు పరిధిలో పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తుని,అన్నవరం, స్టేషన్లో ఎల్ టి టి, న్యూఢిల్లీ,గరీబ్ రథ్ ట్రైన్, మిగతా ట్రైన్లు నిలుపుదల కోసం మరియు ప్లే ఓవర్ బ్రిడ్జి కాకినాడ పార్లమెంట్ పరిధిలో అన్ని రైల్వే స్టేషన్ లో వాటర్ సదుపాయం, బాత్రూమ్స్, శానిటేషన్, గురించి స్టేషన్ అభివృద్ధి అంశాలపై మీటింగ్ లో డి ఆర్ ఎం నరేంద్ర ఆనంద్ పాటిల్ తో మాట్లాడడం జరిగినది. కాకినాడ నుండి షిరిడి వెళ్లే షిరిడి సాయి నగర్ ట్రైన్ లో ఏసి బోగీలు ఎక్కువగా ఉండటం వలన పేద, మధ్యతరగతి ప్రయాణికులకు భారం కనుక, జనరల్ బోగీలు ఎక్కువగా పెంచాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై డి ఆర్ ఎం సానుకూలంగా స్పందించారు. అన్నవరం కు కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం త్వరలో చేస్తామని మీటింగ్ లో తెలపడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి దేవస్థానం తర్వాత అన్నవరం దేవస్థానం పెద్దది కావడం భక్తులు కూడా రోజుకు 50,000 వేలమంది వస్తారని అదేవిధంగా తమలపాకులు రైతులు డైరెక్ట్ గా ట్రైన్ లేక సికింద్రాబాద్ దిగుమతి చేసుకొని అక్కడినుండి వేరే ట్రైన్ కు బొంబాయికి ఎగుమతి చేయడం వల్ల తమలపాకులు పాడవుతుందని రైతులు డి ఆర్ యు సి సి కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు కు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ విషయం డి ఆర్ ఎమ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దీనిపై ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో డి ఆర్ యు సి సి సభ్యులు 19 మంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం

- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి
- ఉద్యాన పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయాలు
- పశుగ్రాసం పెంపకంపైనా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని.. ఈ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంతో పాటు పశుగ్రాసం పెంపకానికి సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులకు మెరుగైన ఆదాయాలు లభిస్తాయని, ఈ నేపథ్యంలో అన్నదాతలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా ఉద్యాన పంటల సాగు చేపట్టేలా చేయిపట్టి నడిపించాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (అయిదెకరాల లోపు) అర్హులన్నారు. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1,09,950 సాయమందుతుందన్నారు. అదేవిధంగా జామకు ఎకరానికి రూ. 1,46,971 మేర సాయమందుతుందని వివరించారు. ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1,85,396 సహాయం అందించడం జరుగుతుందన్నారు.పశువులు కలిగిన సొంత భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు పశుగ్రాసం పెంపకాన్ని కూడా చేపట్టవచ్చని.. 0.50 ఎకరాలో పశుగ్రాసం పెంపకానికి రూ. 32,992 ఖర్చవుతుందని అంచనా వేయగా.. వివిధ పనులకు ఈ మొత్తం మెటీరియల్ లేదా వేజ్ కాంపొనెంట్‌గా అందించడం జరుగుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, వితంతు, విభిన్న ప్రతిభావంతులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 10 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఎంపీడీవో లేదా ఉపాధి హామీ ఏపీవో లేదా గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులు కూడా లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఇవి ఉపయోగపడతాయన్నారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ అనిత, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎంల భద్రతకు చర్యలు: కలెక్టర్

ప్రజాభుమి ప్రతినిధి కాకినాడ



ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యం వద్దనున్న ఇవిఎం గోదామును కలెక్టర్ షాన్‌మోహన్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్ని మాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఇవిఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం గోదాము భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అడ్డకొండ భూమి పేదలకు దక్కే వరకు రైతుకూలీ సంఘం రాజీలేని పోరాటం

- రైతు కూలీ సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం. మల్లిసాల అడ్డకొండ భూమి పేదలకు దక్కే వరకు రైతుకూలీ సంఘం పోరాటం ఆగదని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు.బుదవారం అడ్డకొండ భూమి మామిడి తోట లో అక్రమంగా ఏలేటి పద్మరాజు,ఏలేటి రమేష్ ఫ్యామిలీ వాళ్ళు మామిడి కాయలు కోస్తుండగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆద్వర్యంలో అడ్డుకున్నారు.ఇంత లో మండలం తహసిల్దార్, గ్రామ సర్పంచ్ మరియు పోలీసు లు వచ్చి, అక్రమంగా మామిడికాయలు కోస్తున్న ఏలేటి ఫ్యామిలీ వారిని నిలువరించి,రైతు కూలీ సంఘం నాయకులతో మాట్లాడారు. మామిడికాయలు కోసిన వారిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్, మండల సర్వేయర్ తమ సిబ్బందితో సర్వే నిర్వహించడానికి ఉపక్రమించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 1980 సం..నుండి గత 45 ఏళ్ళు గా మల్లిసాల, గోపాలపురం గ్రామాలలోని ఎస్. సి,ఎస్.టీ,బి.సి, ఇతర పేదలు అనేక కేసు లు, నిర్బంధాలు ఎదుర్కొని నేటికీ పోరాడుతున్నారన్నారు. భూస్వాములైన ఏలేటి ఫ్యామిలీ తమ డబ్బు,రాజకియా పలుకుబడి తో తప్పుడు రికార్డులతో అందులోని ఫల సాయాన్ని దోచుకుంటున్నారని, ఆ భూముల్లో వారి భూమిని అమ్మేసుకుని, తప్పుడు రికార్డులతో ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తూన్నారని వారు ఆరోపించారు. నిష్పక్ష పాతంగా సర్వే నిర్వహించి, మల్లసాల, గోపాలపురం గ్రామాలలోని ఎస్.సి,ఎస్.టి,బి.సి ఇతర పేదల కు పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు.పేదలకు అడ్డకొండ భూములను పెంచే వరకు రాజీ లేని పోరాటం చేస్తాం అన్నారు.ఈకార్యక్రమం లో ఎ.పి. ఆర్.సి.ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు,ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు ( విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శికడితి సతీష్ ,ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు, కర్నాకుల రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్,ప్రగతి శీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు దొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు డాన్ శ్రీను, అర్జున్,బోడకుర్తి అబ్బులు,జాన్, సెబాస్టియన్, సోమరాజు, వేమగిరి వెంకటేశు లు,ఆకుమర్తి పెద్ద, నాగార్జున పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపనలో వైసిపి ఇన్చార్జి సూర్య ప్రకాష్.

ప్రజాభూమి,కాజులూరు.



మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో శ్రీ రామ్ నగర్ కాలనీలో ంజరిగిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ యువజన విభాగం అధ్యక్షులు, రామచంద్రపురం నియోజక వర్గ వైయ స్సార్సీపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈమేరకు ఆయన మండలానికి చెందిన పలువురు వైయ స్సార్సీపీ శ్రేణులతో కలిసి ఆంజనేయ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోమండల వైయస్సార్ సిపి అధ్యక్షులు పిల్లి కృష్ణ మూర్తి, యాళ్ల సత్తిబాబు ,పోతు శ్రీను ,మాస్టర్, పలువురు వైయస్సార్ సిపి శ్రేణులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.డి.యు ఆపరేటర్ల ఆందోళనకు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మద్దతు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రేషన్ వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ఎండి.యూ ఆపరేటర్లను రోడ్డు మీద పడేయడం దారుణమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా చేస్తున్న ఎండియు ఆపరేటర్లకు భరత్ మద్దతు పలికారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో 18 నెలల గడువు ఉన్నా తమను తొలగించడం దారుణమని ఆపరేటర్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని ఎండియూ ఆపరేటర్లు మండిపడ్డారు. వెంటనే తమను విధుల్లోకి తీసుకోవాలని, ఎండియు ఆపరేటర్లు ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. ఈసందర్భంగా ఎండియు ఆపరేటర్లతో కల్సి ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణమ న్నారు. కూటమి ప్రభుత్వ తీరుతో 18 వేల కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని భరత్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎండియు ఆపరేటర్ల డిమాండ్లు నెరవేర్చాలని భరత్ డిమాండ్ చేసారు. ఆపరేటర్ల ఆందోళనలు తమ మద్దతు ఉంటుందని తెలిపారు

# తూర్పు నాబార్డ్ డిడిఎం గా చక్రధర్ రావూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ (డి డి ఎమ్) గా చక్రధర్ రావూరి కొత్త గా పదవీ బాధ్యతల్ని స్వీకరించడం జరిగింది. గతంలో ఈయన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేసిన చక్రధర్ బదలీపై తూర్పు గోదావరి జిల్లా కు రావడం జరిగింది. ఇప్పటి వరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మూడు జిల్లాలకు ఏ జి ఎమ్ గా వ్యవహరించిన డా వై ఎస్ నాయుడు కాకినాడ, కోనసీమ జిల్లాల నాబార్డ్ ఏజీఎం గా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియ చేశారు.తూర్పు గోదావరి జిల్లా నాబార్డ్ డి డి ఎమ్ గా చక్రధర్ మంగళవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నాబార్డ్ డిడిఎం గా బాధ్యతలు చేపట్టిన చక్రధర్ రావూరి కు పలువురు అభినందనలు తెలియ చేశారు.

# గౌతమి గట్లో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్రప్రదేశ్ కర్టెన్ రైస్ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరం లోని గౌతమీ ఘాట్ లో ఘనంగా బుధవారం ప్రారంభం అయిన యోగాంధ్ర ప్రదేశ్ కర్టెన్ రైజర్ కార్యక్రమము. ఈ కార్యక్రమం బుధవారంమే 21 నుంచి జూన్ 21 వరకు యోగ సాధన పై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు ఈ కర్టెన్ రైజ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి రాష్ట్రమంత్రి కందరు దుర్గేష్ తో పాటు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జేసి చిన్న రాముడు, కమిషనర్ కేతన గార్గ్, అదనపు ఎస్పీ మురళీకృష్ణ, ఆర్డీవో కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిషోర్ ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు పట్టణంలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

## మురుగునీటి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రాఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ బుధవారం నిడదవోలు పట్టణంలో పర్యటించారు. తొలుత పట్టణంలోని బస్టాండ్ కు వెళ్లే దారిలో 11వ వార్డు ఉజ్జినవారి వీధిలో పర్యటించిన మంత్రి దుర్గేష్ స్థానికంగా జరుగుతున్న మురుగునీటి కాలువ పనులను పరిశీలించారు. వార్డు ప్రజలతో స్వయంగా మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. త్వరితగతిన మురుగునీటి కాలువ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# పని భారం తగ్గించాలని తాహసిల్దార్కి విఆర్వోలు వినతిపత్రం

ప్రజాభూమి, కాజులూరు




రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త జీవో ప్రకారం వీఆర్వోలకు పని భారం పెరుగుతుందని ఆ భారం తగ్గించాలని కాజులూరు తాసిల్దార్ కి మండల వీఆర్వోలు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం కాజులూరు తాసిల్దార్ కార్యాలయంలో మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు మాస్వరపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు సంఘం ప్రతినిధులుతో కలిసి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల విఆర్ఓ సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా జీవో నెంబర్ 4 ప్రకారం రెండు సచివాలయాలను ఒక్క క్లస్టర్ గా మార్చుట వలన ప్రస్తుతం ఉన్న ఉన్న వీఆర్వో లలో సగం మంది వీఆర్వో లు తగ్గిపోతున్నారని అన్నారు .ఇప్పటికే సచివాలయాల్లో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు 95% ల ద్వారా మాత్రమే పరిష్కరించబడుతూన్నాయని కావున ఇలా రెండు సచివాలయాలకు ఒక విఆర్వో ని నియమించడం వల్ల అధిక పనిభారం పడుతుంది దీంతో ప్రతి సచివాలయం నకు ఒక విఆర్వో ని ఉంచాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, విష్ణువు, సూర్యనారాయణ, శ్రావణి కుమారి, శివ కుమార్ మండల విఆర్ఓలు పాల్గొన్నారు.

# యోగాభ్యాసం జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకోవాలి:జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం





ప్రతీ కుటుంబంలోను యోగాభ్యాసం జీవన శైలిలో ఒక భాగంగా అలవర్చుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర-2025 "ను పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వ హించే కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టి ప్రారంభించారు. జిల్లా అధికారులతో కలిసి యోగా సనాలు వేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచానికి భారతదేశం యోగాను అందించి సమకాలిన జీవన ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గం చూపిందన్నారు వేలాది సంవత్స రాల భారతీయ వారసత్వమైన యోగా విశిష్ట ప్రక్రియను ప్రతి ఇంట్లో అను సరించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. యోగాభ్యా సన ప్రయోజనాలపై వెల్లడైన శాస్త్రీయ ఆధారాల కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపు కుంటున్నార న్నారు.జూన్ 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ యోగా శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును సాధించడానికి చక్కటి మార్గమన్నారు. యోగా మనసు శరీరం ఆత్మలను కలిపే ఒక ప్రక్రియనీ ,శ్రేయస్సు సమతుల్యత ను ప్రోత్స హిస్తుందన్నారు. యోగ సాధన వల్ల బహుళ ప్రయో జనాలు ఆరోగ్యపరంగా సమకూ రతాయన్నారు. యోగ ప్రక్రియ వ్యాయామం శ్వాసక్రియ, ధ్యానం అనే మూడు ప్రధాన అంశాల పై ఆధారపడి ఉంటుందన్నారు. యోగా క్రమం తప్పకుండా సాధన చేస్తే శారీరక మానసిక భావోద్వేగ శ్రేయస్సును సాధిం చడానికి శక్తివంతమైన అధునాతన క్రమశిక్షణగా మారుతుం దన్నారు. మే 27న మాస్ ర్యాలీ ప్రజా ప్రతినిధు లతో నిర్వహి స్తారని మే 28న మండల స్థాయిలో ర్యాలీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తాసిల్దార్లతో నిర్వహి స్తారని జూన్ 4న మున్సిపల్ గ్రామస్థాయి లో ర్యాలీలు ఉంటాయని, జూన్ 5 నుండి 14 వరకు స్వయం సహాయక సంఘాలు స్టూడెంట్స్ యూత్ సీనియర్ సిటి జన్స్ కు శిక్షణ కార్యక్ర మాలు ఉంటాయని అదేవిధంగా యోగ సాంగ్స్ పెయింటింగ్స్ పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు జూన్ 21న ప్రధాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్, డిఆర్ఓ రాజకుమారి, యోగ మాస్టర్ దుర్గాప్రసాద్, ఓం శాంతి ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

# భూవివాదాలు తగ్గుముఖం పట్టేందుకే రీ సర్వే :జె సి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం




రీ సర్వే దస్త్రాల డిజిటలైజేషన్తోనే భూవివాదాలకు అడ్డుకట్ట పడుతుందని కోర్టుల్లో భూ వివాదాలు తగ్గుముఖం పడతాయని వందేళ్ల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కావటంతో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జా యింట్ కలెక్టర్ టి నిశాంతి అధికారులకు సూచించారు బుధవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయ లక్ష్మి ముఖ్య కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిలు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ రెండో దశ పురోగతి ప్రాధాన్యత ప్రాజెక్టులకు భూసేకరణ ప్రభుత్వ ఉద్యో గుల బదిలీలు భూముల క్రమబద్ధీకరణ - 2025, అందరికీ ఇల్లు నీటి తీరువ వసూళ్ళ అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె ఉద్యోగులను ఉద్దేశించి మా ట్లాడుతూ సిబ్బంది కొరత, నిధుల సమస్యను అధిగ మించడంపై దృష్టి పెట్టి అందు బాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుని ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దన్నారు రైతులు, భూయాజ మానులకు నోటీసుల జారీ చేస్తూ గ్రామంలో ప్రైవేట్, ప్రభుత్వ, భూములకు, రైతుల సమక్షంలోనే కొలతలు వేసి హద్దులు నిర్ణయిం చాలని, రీసర్వే ద్వారా అన్ని భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం రెండో దశ సర్వే అత్యంత ఖచ్చితత్వంతో దశలవారీగా పూర్తి చే యాలని ఆదేశించారు. భూముల క్రమ బద్ధీకరణ -2025 క్రింద అభ్యంతరా లు లేని ప్రభుత్వ భూము లలో నివాసం ఉంటున్న నిజమైన అర్హులను గుర్తించి హక్కులు సంక్ర మింపచేయాలని సూచిం చారు. వివిధ లేఔట్లలో లబ్ధిదారులకు ఇండ్లు స్థలాలు ఇవ్వగా మిగిలిన 1.5 సెంట్ల స్థలాలను సర్వే ద్వారా గుర్తించి కొత్తగా దరఖాస్తు చేసు కున్న వారి అభీష్టానికి అనుగుణంగా కేటాయిం చాలన్నారు. గతంలో మంజూరు చేసిన నివేశ న స్థలాల డేటా ఆధారం గా ప్రస్తుత కొత్త దరఖాసు దారుల వివరాలను సూపర్ క్రాస్ చెక్ చేస్తూ నిజమైన లబ్ధిదారులను గుర్తించాల న్నారు. గ్రామ మండల, సర్వేయర్లు రీ సర్వే డీటీలు తాసిల్దార్లు తమ తమ లాగిన్ ల ద్వారా ఆన్లైన్ డేటాను ఎప్పటికప్పుడు ఎంట్రీ చేస్తూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నా రు.రీసర్వే కి సంబంధించి క్షేత్రస్థాయి సర్వే గ్రామ బ్లాక్ సరి హద్దులు గుర్తింపు ప్రభుత్వ భూములు గ్రౌండ్ ట్రూథింక్ ప్రక్రియ లను సమాంతరంగా నిర్వహిస్తూ రెవెన్యూ రికార్డులను స్వచ్ఛీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు పి శ్రీకర్ ,కె మాధవి, డి అఖిల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్, యస్ డి సి, పి కృష్ణమూర్తి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు సూపరిం టెండెంట్ ఏసుబాబు తదిత రులు పాల్గొన్నారు

# రాజమహేంద్రవరానికి తెలుగు విశ్వవిద్యాలయం సాధించ గలిగాను

**ఎమ్మెల్యేగా గర్వపడుతున్నాను**

**మంత్రి లోకేష్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు**

**మీడియాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధాని రాజమహేంద్రవరం కి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాధించ గలిగానని సిటీ ఎమ్మెల్యేగా దీనికి గర్వపడుతున్నానని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి కేంద్రంగా తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని అన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ళపాటు హైదరాబాద్ లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇకపై రాజమండ్రి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తాను 2024 ఆగస్టు 5న ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రతిపాదన పంపించానని, దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబర్ 17వ తేదీన అన్ని వివరాలు అందచేసినట్లు తెలిపారు. ఆనాడు లోకేష్ తాత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయం స్థాపిస్తే నేడు ఆయన మనవడు లోకేష్ దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని మన తెలుగు వారసత్వం, చరిత్ర ప్రతిబింబించేలా రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతోపాటు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సంస్కృత కళాశాల ఏర్పాటు కావాలని కోరామని ఆయన చెప్పారు. దీనివల్ల బిఎ తెలుగు అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని సదనం కళాశాల పరిశీలనకు వెళ్ళిన సమయంలో కొందరు విద్యార్థులు చెప్పారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవి కూడా ఏర్పాటు చేయాలని కోరానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. రాజ రాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రికి పూర్వవైభవం తెచ్చేందుకు తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడకు వచ్చే విధంగా తనవంతు చేసినకృషి ఫలించినందుకు గర్వంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ లో ఉన్న పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి 2024-25 సంవత్సరానికి జూన్ 1 వ తేది 2024 న తెలంగాణ విద్యార్థులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, దీంతో యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ వి నిరీక్షణబాబు ఈ విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మనం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. దాంతో తాను 2024 ఆగస్టు 5న మంత్రి నారా లోకేష్ కు దీని చరిత్ర వివరిస్తూ ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీని మనవడిగా కొనసాగించాలని అభ్యర్థించినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని కలిసి వచ్చి ఇప్పుడు తెలుగు విశ్వవిద్యాలయం రాజమండ్రి కేంద్రంగా బొమ్మూరులో ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తెలుగు విశ్వ విద్యాలయం బొమ్మూరు సాహిత్య పీఠానికి 50 ఎకరాల స్థలం ఉండేదని ఇటీవల అందులో 17 ఎకరాలకు పైగా జీపీసీఎల్, నాక్, కలెక్టర్ కార్యాలయం భవనాలకు కేటాయించారని ఆయన తెలిపారు. మిగిలిన 33 ఎకరాల్లో తెలుగు విశ్వవిద్యాలయం 12 విభాగాలు ఏర్పాటు చేయడానికి సహచర ఎమ్మెల్యేలు ఎంపీ, మంత్రి కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి ఇది ప్రజల విజయమని వ్యాఖ్యానించారని ఎవరి చిత్రపటాలకి పాలాభిషేకం, పూల మాలలు వేయవద్దని కూడా సూచించారని ఆయన చెప్పారు. తనకు సన్మానం చేసి శాలువాలు కప్పాలని అరిచి గీ పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు, యువ మంత్రి నారా లోకేష్ కు ఉన్న తేడా ఇదేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయానికి రాజమండ్రి తోపాటు శ్రీశైలం, కూచిపూడిలో కూడా కేంద్రాలు ఉన్నాయని, వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాజమండ్రి క్రైం హబ్ గా మారితే కూటమి అధికారంలోకి రాగానే కల్చరల్ హబ్ గా మార్చుతామని ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు తెలుగు విశ్వ విద్యాలయం సాధించి చూపించారని ఆయన సగర్వంగా చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై.శ్రీను, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మరుకుర్తి రవి యాదవ్, మొకమాటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణారావు పాల్గొన్నారు. ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.హైదరాబాద్ నుంచి తెలుగు సాంస్కృతిక సాహిత్య రాజధాని రాజమండ్రికి తెలుగు విశ్వ విద్యాలయం తరలి వచ్చేందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కృషి చాలా ఉందని యూనివర్శిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు తెలిపారు. ఆయన చేసిన ప్రతిపాదనపై స్పందించి రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐతపూడిలో 140 కాసులు బంగారం చోరీ

## కేసు నమోదు ,డాగ్ స్క్వాడ్ తో శోదాలు సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి

ప్రజాభూమి,కాజులూరు

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కుటుంబం తీర్థయాత్రలకు వెళ్లడంతో ఈనేపద్యంలో సుమారు 140 కాసులు బంగారం చోరీ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో విషయం తెలుసుకున్న కాకినాడ డీఎస్పీ దేవరాజ్ పాటిల్ మానిష్, సి ఐ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించి వివరాలు సేకరించారు. ఎస్సై మోహన్ కుమార్ కథనం ప్రకారం కాజులూరు మండలం ఐతపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వర రావు తన భార్యతో ఈనెల 15వ తెదిన బుధవారం బయలుదేరి తిరుపతి వెళ్లి 20వతేది మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చే సరికి వేసిన తలుపులు వేసినట్టే ఉండి ఇంట్లోనే ఉన్న ఇనుప బీరువా నుండి సుమారు 140 గ్రాముల బంగారం చోరీ కి గురైయ్యింది దీంతో వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ మోహన్ కుమార్ తెలిపారు.అయితే ఈచోరికి పాల్పడిన అగంతకులు కేవలం ఒక ఇనుప భీరువానే టార్గెట్ చేసి మరో చోట నున్న బంగారం,వెండి వస్తువులను వదిలి వెళ్ళడంతో చోరిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అదేవిదంగా ఇంటి వెనుక ఉన్న సిసి కెమేరాను సైతం దొంగలు తీసుకువెళ్ళి పోవడంతో ఇక్కడ చోరి జరిగిన పరిస్థితి ఆలోచిస్తే ఎవరో పూర్తిగా ఆ కుటుంబం స్థితి గతులు తెలినవారై ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఏదిఏమైనా డాగ్ స్క్వాడ్ , క్లూజ్ ఆధారాల ద్వారా పోలీసులు విచారణలో తేలాల్సి వుంది.సంఘటనా స్థలాన్ని కాకినాడ దేవరాజ్ పాటిల్ మానిష్, కాకినాడ రూరల్ సి ఐ చైతన్య కృష్ణ సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సంఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీంలు ద్వారా వివరాలు, ఆధారాలు సేకరించడం జరిగిందని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.





ప్రజాభూమి



## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గం తులసి రెడ్డి

ప్రజా భూమి తొండూరు



భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గమని రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.బుధవారం తొండూర్ మండలం, అగుడూరు శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం లో జరిగిన భాగవత సప్తాహం కార్యక్రమం లో తులసి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు.ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీ మద్ భాగవతం అన్నారు.ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు,ముచికుందుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాధించే మోక్ష శాస్త్రమే భాగవతం అని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగవతులు శ్రీయుతులు బాలకృష్ణా రెడ్డి,చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, రఘురామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ తెలుగు నాడు క్యాలెండర్‌ను ఎంపీ కి అందజేసిన అధ్యక్షుడు

ప్రజాభూమి, పులివెందుల



రాయల్ తెలుగు నాడు క్యాలెండర్ ను బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాయల్ తెలుగు నాడు అధ్యక్షుడు గంగుల వీరాంజనేయులు, (సోపాల వీర) ఉపాధ్యక్షులు కావలి కృష్ణ తేజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, లు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రాయల్ తెలుగు నాడు క్యాలెండర్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడప జిల్లా కాసినాయన మండలం బాలమ్మ సత్రంలో అనాధాశ్రమంలో బుధవారం బెంగళూరుకు చెందిన కొండవీటి రాజా రమేష్, అంబిక కుమార్తె చరణ్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి శ్రీనివాసులు, పి. గురివిరెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబయ్య మాట్లాడుతూ లక్షలు, కోట్లు సంపాదిస్తున్న సంపాదించిన సంపదలో సంతోషం ఉండదని మనం సంపాదించిన వాటిలో వృద్ధులకు, పేదలకు అన్నదానానికి సహకారం అందించినప్పుడు వచ్చే ఆనందం మరి ఎందులోనూ ఉండదని పేర్కొన్నారు. ఎవరు లేని అవ్వ తాతలకు మనము ఉన్నామని భరోసా కల్పించి మన పుట్టినరోజు వేడుకల్లో, శుభకార్యాలలో ఆరోజు వారికి పలకరించి భోజనానికి వారితో పాటు మనం పాల్గొనడంలో ఉన్న సంతోషం మరి ఎందులో లేదన్నారు. అనంతరం రాజా రమేష్, అంబిక కుమార్తె చరణ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అవ్వ తాతలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అవ్వ తాతలు మాట్లాడుతూ దాతలు మాకు మంచి విందు భోజనం ఏర్పాటు చేసిన శరణ్య నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బాలమ్మ సత్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే శ్రీ హనుమాన్ విజయ యాత్ర కు అన్ని ఏర్పాట్లు సిద్ధం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ శ్రీ ప్రసన్న హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమానికి హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ తరలి రావాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ లో గల శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నుండి గురువారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు పూలంగళ్లు, బంగారు అంగళ్ల వీధి మీదుగా పాత బస్టాండ్ వరకు ఈ విజయ యాత్ర కొనసాగుతుందని అంతకుముందు ఉదయం 11 గంటలకు భక్తాదులకు అన్న ప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం కలదని ప్రతి ఒక్కరు ఈ అన్నదాన కార్యక్రమానికి వచ్చి దైవ కృపకు పాత్రులు కాగలరని అలాగే సాయంత్రం జరిగే శ్రీ హనుమాన్ విజయ యాత్రలో హిందూ బంధువు లందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతికి ఏర్పాట్లు సిద్ధం ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్

ప్రజాభూమి, పులివెందుల



కదిరి రోడ్డు కంకర మిషన్ వద్ద కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం జరగబోవు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని ఆలయంలో ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకారం ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని పులివెందుల నియోజకవర్గ ప్రజలు హనుమా న్ జయంతి రోజు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా అన్నదా న, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించు వారు ఈ 8008821129 సంప్రదించవలెనని తెలిపారు.

## ఆన్ లైన్ లోనే పంచాయతీ పన్నులు వసూలు

ప్రజాభూమి ముద్దనూరు

పంచాయతీ పన్నులు వసూలు ఇక ఆన్లైన్ ద్వారానే చెల్లించాలని గ్రామ ప్రజలకు మేజర్ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనరసింహులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో పంచాయతీ పన్నుల వసూలు విధానంలో అవకతవకలు జరుగుతున్నాయని నేటి ప్రభుత్వం కొత్తగా స్వర్ణ పంచాయతీ అనే ఓ నెట్ ఫోర్టర్ను రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ వ్యాప్ ద్వారానే ఇంటి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజులు వసూలు ప్రక్రియ అంతా ఆన్లైన్ ద్వారానే చెల్లించేందుకు ఇంటి యజమానులు వారి ఫోన్ నెంబర్లను మీ వద్దకు వచ్చే పంచాయతీ సిబ్బందికి గాని, లేనియెడల కార్యాలయం వచ్చి సచివాలయ సిబ్బందికి గాని ఇవ్వాలని ఆయన తెలిపారు,

## ఎంపీపీ, జడ్పీటీసీ నిధులతో మండల అభివృద్ధి , ఎంపీపీ చల్లా గంగాదేవి జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి

### గ్రామాలల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాభూమి ,వేముల




మండల లోని అన్ని పంచాయతీ లలో పారిశుధ్యం పై అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని, ఎంపీపీ చల్లా గంగాదేవి ,వైకాపా నాయకుడు వెంకట నారాయణ అన్నారు.బుదవారం ఉదయం , మండలం లోని స్థానిక , మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సభాభవనం నందు ఎంపిడిఓ రాధ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి ,జడ్పిటిసి వెంకటవైపు రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి మాట్లాడుతూ సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు,ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులుచేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు,తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఏస్ ఏ ఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన తాగునీరు సమస్య ఉంటే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు.ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ అరటి రైతులకు నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించాం అని,అలాగే ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే పరికరాలపైన వివరించారు.

విద్యుత్ శాఖ పై పలు సమస్యలు రావడం తో వెంటనే అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓ తెలిపారు,అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ గణేష్ మాట్లాడుతూ మండలం లో చేపట్టిన రోడ్డు ల స్థితి గతులను వివరించారు.అలాగే మండల పంచాయతీ రాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండలం లో వివిధ నిధులతో చేపట్టిన పనుల వివరాలను సభదృష్టికి తీసుకువచ్చారు. ఏ పి యం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్వాక్రా రుణాలు విరివిగా అందిస్తాం అని,అలాగే సబ్సిడీ ద్వారా అందించే సోలార్ల ను ఉపయోగించుకోవాలి అన్నారు.పెండ్లూరు సర్పంచ్ నాగేళ్ళ పార్వతమ్మ ఉపాధి పనుల అవకతవకలపై సభలో వినతి పత్రాన్ని అందజేశారు, అవకతవకలను అరికట్టక పోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోపంచాయతీ సెక్రటరీ లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల యువతలో నూతన ఉత్సాహం

### టిడిపి యువ నాయకుడు మఠం రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట



కడప పట్టణంలో ఈనెల 27 28 29 తారీకుల్లో జరుగుతున్న మహానాడుకు, రాజంపేట నియోజవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలం నుంచి తెలుగు యువత పక్షాన కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులను విద్యావంతులను నారా లోకేష్ అభిమానులను తరలించడం జరుగుతుందని మండల తెలుగు యువత నాయకుడు మఠం రాజు తెలిపారు. మండలంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ ముఖ్యంగా నారా లోకేష్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల యువతలో నూతన ఉత్సాహంతో పాటు మంచి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావడంతో రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన జరగడంతో నిరుద్యోగులైన యువ కులు ఈ ప్రభుత్వం పట్ల లోకేష్ వ్యవహార శైలి పట్ల ఆకర్షితు లైనారని తెలిపారు. మండలం లోని 13 పంచాయతీల నుంచి పంచాయతీకి కనీసం వంద మందిని మహానాడుకు తీసుకెళ్ళేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. రాజంపేట నియోజవర్గం సీనియర్ నాయకుడు మాజి రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య సహాయ సహకారాలతో మహానాడు జరిగే మూడు రోజులకు భారీ ఎత్తున జన సమీకరణ చేయడం జరుగుతుందని రాజు తెలిపారు. వైస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బహిర్గతం కావడంతో ప్రజలందరూ జగన్ రెడ్డి పట్ల ముఖ్యంగా కడప జిల్లాలో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. తెలుగుదేశం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు ఈ రాష్ట్ర పురోభివృద్ధికి చంద్రబాబు విజన్ కు తార్కనులుగా నిలుస్తాయన్నారు. మండలము పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు యువకులు హాజరు కావాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నానని మఠం రాజు తెలిపారు.

## ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటాం ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని,నాయకులకు, కార్యకర్తల కు అండగాఉంటామని,ఎంపీ అవినాష్ రెడ్డి అన్నా రు. బుధవారం ఆయన జగన్ క్యాంప్ కార్యాల యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక లకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. ఉచిత బస్సు, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ దేవస్థానం పనులలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### సీ.పి.యం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్







ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని శ్రీ పోలేరమ్మ దేవస్థానం పనులలో జరిగిన అభివృద్ధి పనులలో అవినీతిపై అధికారులు విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీ.పి.యం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం స్థానిక సీ.పి.యం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.... బ్రహ్మంగారి మఠం మండల కేంద్రము లోని శ్రీ పోలేరమ్మ అమ్మవారు ఆలయంలో 1. ప్రహరి గోడ నిర్మాణము అంచనా వ్యయము - రూ?69.5 లక్షలు
2. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము అంచనా వ్యయము -రూ? 26 లక్షలు
3. వంట మరియు భోజనశాల నిర్మాణము అంచనా వ్యయము - రూ? 18.5 లక్షలు !
4. ముఖ ద్వారము అంచనా వ్యయము -రూ?8.5 లక్షలు

జరిగిన పనులలో భారీగా అక్రమాలు జరిగాయని ఆలయ పనుల్లో నాణ్యత లేదని చిన్న పటి వర్షానికి వస్తే అమ్మవారి ఆలయం ఆవరణ అంతా నీటి తో చెరువుల తలపిస్తుంది. అమ్మవారి దర్శనానికి వెళ్లాలంటే భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని భక్తులు తెలిపారు. గతంలో పనులు చేసే సమయంలో పనులలో నాణ్యత లోపించిందని సీ.పి.యం పార్టీగా పనులను అడ్డుకున్నామని వారు గుర్తుచేశారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్షం వల్ల పనులు నాణ్యత లేకుండా చేసి భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయని వారు తెలిపారు. పోలేరమ్మ ఆలయం పనులలో అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి అధికారులు, కాంట్రాక్టర్ ల అవినీతి పాత్రపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు,రాజనీతిజ్ఞుడు. -డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,ధృవకుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లి



కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు,మాజీ భారత ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి కీర్తించారు. బుధవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి 1991 వరకు 6 సంవత్సరాల పాటు ఏఐసీసీ అధ్యక్షులుగా,1984 నుంచి 1989 వరకు 5 ఏళ్ల పాటు భారత ప్రధానిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు దేశానికి రాజీవ్ ఎనలేని సేవ చేశారన్నారు.

జాతి నిర్మాణం లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ఠ వయో పరిమితిని 21 ఏండ్ల నుంచి 28 ఏండ్లకు తగ్గించిన యువత పక్షపాతి రాజీవ్ అన్నారు.స్థానిక సంస్థల లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారిత కు కృషి చేసిన మహిళా పక్షపాతి అన్నారు.73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన దార్శనికుడు రాజీవ్ అని తులసి రెడ్డి కీర్తించారు.దేశంలో ఎలెక్ట్రానిక్ ,సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అని ధ్రువకుమార్ రెడ్డి అన్నారు.1991 మే 21 న తమిళనాడు లోని శ్రీ పెరంబదూర్ వద్ద %టుజు% ఉగ్రవాదుల దురాగతానికి రాజీవ్ గాంధీ బలై పోయారని, అందుకే మే 21 ని ఉగ్రవాద వ్యతిరేక దినంగా జరుపుకుంటున్నామని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా,చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్,బద్రి,వేమయ్య,వేమా రాజా, మదార్,రవి, సాయి, చందూ పాల్గొన్నారు

# గంగమ్మలకు సారె సమర్పించిన చెవిరెడ్డి లక్ష్మీ

ప్రజా భూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెన్నూరు, రాయలచెరువుపేట గ్రామాల్లో బుధవారం జరిగిన గంగమ్మ జాతర్లకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ సారెను సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు నెన్నూరు, రాయలచెరువు గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను తీసుకువెళ్లారు. గ్రామ శివార్లకు చేరుకున్న చెవిరెడ్డి లక్ష్మీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీర్చిన గంగమ్మలను దర్శనం చేసుకున్న చెవిరెడ్డి లక్ష్మీ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతో మమేకమైన చెవిరెడ్డి లక్ష్మీ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ జాతరలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రాయల్ చెరువు సర్పంచ్ మురగయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు :ఇద్దరు రైతులు అక్కడికక్కడే మృతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోనికోమటికుంట వద్ద (అమరావతి- అనంతపురం) జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న (టీవీఎస్ ఎక్సెల్) వాహనాన్ని వెనక నుండి కంభం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మార్కాపురం మండలంలోని కొండేపల్లి గ్రామానికి చెందిన చాగంటి గాలిరెడ్డి (64), మండలంలోని వేములకోట పంచాయతీలోని వేముల పేట గ్రామానికి చెందిన జంకె శ్రీనివాసరెడ్డి (55)లు మృతి. ఘటన స్థలానికి చేరుకున్న మార్కాపురం గ్రామీణ ఎస్సై అంకమ్మరావు, ఏఎస్ఐ లక్ష్మీ రంగయ్య, పోలీస్ సిబ్బంది మృతదేహాలను మార్కాపురం జీజీహెచ్ కీ తరలించారు.

## గంగుడు పల్లెను సందర్శించిన టీటీడీ బోర్డు సభ్యుడు కోటేశ్వరరావు..!

ప్రజా భూమి, చంద్రగిరి:



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు కోటేశ్వరరావు బుధవారం సతీసమేతంగా చంద్రగిరి మండలం, గంగుడు పల్లె గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన అప్పి రెడ్డి కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు అతిథిగా విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అప్పిరెడ్డి కుటుంబ సభ్యులు, స్నేహితులు కోటేశ్వరరావు దంపతులనుసన్మానించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావుమాట్లాడుతూ "గంగుడు పల్లె లోయలు, కొండల నడుమ ప్రకృతి సౌందర్యం తో ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. ఇక్కడివాతావరణం నాకుఎంతో ఆనందాన్నిచ్చింది మరియు అప్పిరెడ్డి కుటుంబ సభ్యుల ఆతిథ్యం మనసుని హత్తుకుంది అన్నారు. అలాగే, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవ చేసే అరుదైన అవకాశం నాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారు, అందుకు ఆయనకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటాను. టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఇతర బోర్డు సభ్యుల సహకారంతో తిరుమల దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచే విధంగా పనిచేస్తాంఅని వెల్లడించారు. తదుపరి, ఆయనను చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కొండారెడ్డి ఊరులో ని శ్రీ కనుగొండ రాయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కలసి, పురాతన ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉక్కు కార్మికుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్.షర్మిలా రెడ్డి

ప్రజాభూమి ,విశాఖపట్నం



విశాఖ ఉక్కు యజ మాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డిమాండ్ల సాధన పై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలను కూడా చేపట్టక పోవడం కార్మికులసమస్యలను పరిష్కరించకపోవడం చాలాదురదృష్టకరం .కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమనిఅన్నారు .స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ మా అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసమని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని ఏపీ పిసిసి రాష్ట్ర,అధ్యక్షురాలు నిరూపించిందన్నారు .కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ. తక్షణమే తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ ,పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా ,డిమాండ్ చేశారు

## నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజా భూమి ముద్దనూరు




మండల పరిధిలోని చిన్న దుద్యాల గ్రామంలో గ్రామంలో పంచాయతీ తాగునీటి మోటార్ మరమ్మత్తుల విషయంలో కేసు నమోదైన ముగ్గురు వ్యక్తులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జమ్మలమడుగు ముద్దనూరు జాతీయ రహదారిలోని శివాలయం సమీపంలో నిందితులు బో రె రెడ్డి మదన్ మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వీరు ముగ్గురు ఆలయ సమీపంలో కనిపించగా సిఐ దస్తగిరితన సిబ్బందితో వెళ్లి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు ముగ్గురు బిజెపికి చెందిన వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లపై దాడి చేసిన వారుగా వీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం పాఠకులకు తెలిసినదే.

# గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి

ప్రజాభూమి,రామచంద్రాపురం,



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం రాయల చెరువు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు బుధవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా రాయల చెరువు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాయల చెరువు గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దంపతులు మేకల తిరుమలరెడ్డి, మాధవి, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో జనసేనను భాగస్వామ్యం చేయండి..!!

### జిల్లా కలెక్టర్ కి జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర వినతి..

ప్రజాభూమి ,చంద్రగిరి:



జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పార్టీ నాయకుల భాగస్వామ్యాన్ని కోరుతూ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేసి ఈ క్రింది ముఖ్య అంశాలు జత చేశారు.

1.అధికారుల నిర్లక్ష్యం మరియు సమన్వయం లేకపోవడం..గత సంవత్సరంగా ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం జనసేన నేతలకు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సమన్వయం లేకపోతే, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు .

2.కూటమి సఖ్యత మరియు పొత్తు ధర్మం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకారం, ప్రభుత్వం మరియు పార్టీల మధ్య సహకారం (పొత్తు ధర్మం) అవసరం. అయితే, అధికారులు ఈ విషయంలో చురుకుగా వ్యవహరించడం లేదని దేవర మనోహర్ విమర్శించారు. కూటమిలో ఐక్యత లేకపోతే, ప్రభుత్వ వైఫల్యాల బాధ్యత అధికారులపై పడుతుందని ఆయన హితబోధ చేశారు .

3.కలెక్టర్ సానుకూల ప్రతిస్పందన..ఈ విషయంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారని, అన్ని శాఖల అధికారులతో చర్చించి కూటమిలో ఐక్యత తీసుకురాబోతున్నట్లు తెలిపారు. ఇది భవిష్యత్తులో ప్రభుత్వ-పార్టీ సహకారాన్ని మెరుగుపరచగలదని ఆశించారు .

4.సంక్షేమ పథకాల స్పష్టత అవసరం..ప్రభుత్వ పథకాల అమలు మరియు నియమాలు స్పష్టంగా తెలియకపోతే, అయోమయ పరిస్థితులు ఏర్పడతాయి. అందువల్ల, పార్టీ నాయకులకు సమాచారం సకాలంలో అందించడం మరియు వారిని కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం అవసరమని ఒత్తిడి చేశారు.

5.ప్రజా సేవలో భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత.. ఇతర సందర్భాలలో కూడా, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్యం విజయవంతమైన అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం అని నిరూపించబడింది. ఉదాహరణకు, ఆరోగ్యం మరియు విద్యా రంగాలలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు మెరుగైన ఫలితాలను ఇచ్చాయి . అదేవిధంగా, రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వం మధ్య సహకారం కూడా ప్రజా సేవలను మరింత ప్రభావవంతంగా చేయగలదు.ప్రజా సేవలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు మరియు రాజకీయ నాయకుల మధ్య స్పష్టమైన సమన్వయం అత్యంత ముఖ్యం. కలెక్టర్ సానుకూల ప్రతిస్పందన ఈ దిశలో ఒక మంచి నిర్ణయమని దేవర మనోహర్ అభిప్రాయపడ్డారు.

# సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

- జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
- సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము






జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు దృష్టికి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పీ సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాల్లో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లిఖిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు.

అనంతరం అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మాట్లాడుతూ, జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట కూడా తనిఖీలు చేయాలని, రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా, లేదా ? అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. పలు పీహెచ్సీలలో ఆయా పడకలకు సరిపడాకంటే ఎక్కువ మంది వస్తున్నారని, డ్రగ్స్ బడ్జెట్ కోసం స్పెషల్ సెక్రటరీకి లేఖ రాశామని, పీహెచ్సిలలో ఖాళీల గురించి ప్రతిపాదనలు పంపించామని, రాబోయే రోజుల్లో సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా, లేదా? అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు. గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్లు నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు. పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లోని పిహెచ్సి, సిహెచ్సిలను వికేంద్రీకరణ చేశామని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారానికి ఒక పిహెచ్సి, సిహెచ్సిలను తనిఖీ చేసేలా చూడాలన్నారు. వారిచ్చే నివేదికల ఆధారంగా జిల్లా యూనిట్ గా డి ఎం హెచ్ ఓ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల స్పెషలిస్టులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని, వాకిన్ ఇంటర్వ్యూలు చేసి వారిని నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయకపోయినా డబ్బులు తీసుకోవడంపై ఏపిడిలను నియమించి తప్పులు జరిగితే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని డ్వామా పిడి ని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ ప్రమోషన్లు జరుగుతాయని, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా ప్రమోషన్లు ఇస్తామని, ఆయాచోట్ల ఖాళీల సమస్య పరిష్కరిస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శుక్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వివరాలను తెలియజేయాలని, అట్టి వారి భూములను చుక్కలభూమినుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న వారి అడంగల్ చూపించి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అధికారులు బ్యాంకులకు చెప్పాలని, ఈ విషయమై బ్యాంకులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు. చెరువుల కింద ,లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, వంకలలో అక్రమంగా ఇల్లు కట్టుకుని ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై వారికి నోటీసులు కూడా ఇది వరకే జారీ చేశామని, నీళ్లు రాకమునుపే లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని మరొకమారు విజ్ఞప్తి చేశారు.

కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పలు సమస్యలతో పాటు ఆర్డిటి సమస్యలు కూడా ప్రస్తావించారు. శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ, చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన

పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677